'టీడీపీ మహాశక్తి'కి తెలుగు మహిళలు

విశాలాంధ్ర-ఒంగోలు : మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగే మహాశక్తి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒంగోలు నియోజకవర్గం నుండి మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో తెలుగు మహిళలు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా మహాశక్తి కార్యక్రమం విజయవంతం కావాలని టిడిపి నాయకులు కోరారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలి

దోర్నాల ఎస్ఐ అంకమ్మరావు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని దోర్నాల ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు. శుక్రవారం దోర్నాలలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరాలని విద్యార్థులకు తెలుపడం జరిగింది. పాఠశాలలో మంచిగా చదువుకొని టీచర్స్‌తో పాటు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి విద్యార్థి ఒక మంచి లక్ష్యంతో చదువుకోవాలని తెలుపడం జరిగింది. ప్రతి ఇంట్లోని తమ మొబైల్ నందు దిశా యాప్ కలిగి ఉండాలని తెలుపడం జరిగింది.

ఖరీఫ్ సీజన్లో ఈ-క్రాప్ పంట నమోదు చేయించుకోండి

విశాలాంధ్ర-తాళ్లూరు : 2023 ఖరీఫ్ సీజన్లో భాగంగా రైతులు తాము పండించే పంటలకు సంబంధించి ఈ క్రాప్ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని నాగంబొట్ల వారి పాలెం గ్రామ రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం ఆయన రైతులకు ఈ క్రాప్ నమోదుపై సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరపు ఖరీఫ్ సీజన్లో భాగంగా పంటల వివరాలను రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులకు అందించి పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. బహువార్షిక పంటలు, ఏక వార్షిక పంటలు, మూడు నుండి ఆరు నెలల వరకు పండించే పంటలు, తదితర పైర్లకు సంబంధించిన వివరాలను భూమి విస్తీర్ణం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, పట్టాదారు పాసు పుస్తకంతో ఈ క్రాప్ పంట నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చంద్రశేఖర్, ఏఈఓ నాగరాజు, సొసైటీ అధ్యక్షులు శనివారపు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు డి శ్రీను పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసులు తెలియజేశారు. శుక్రవారం పీసీ పల్లి సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరికీ ఉండాలని అర్హత ఉండి ఏ ఒక్కరు ప్రభుత్వ పథకాలను కోల్పోకుండా ఉండాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జఫన్య జడ్పిటిసి లక్ష్మీకాంతం ఎంఏఏబి చైర్మన్ ఏరువ నరసింహ మేకల మాల్యాద్రి ఉండేల వెంగళరెడ్డి పరిమి వెంకట్రావు మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య సర్పంచులు తాళ్లూరు మరియమ్మ ఎంపీటీసీలు గుంట గాని స్వప్న భాస్కర్ భూమిరెడ్డి కొండారెడ్డి పులి వెంకటేశ్వర్లు డబ్బు కొట్టు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగుచేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్‌పురం రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి జి మధు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలి చైర్మన్ పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ ఇటీవల డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకం కింద, ఖరీఫ్ 2022 సంవత్సరంకు 1.83 కోట్లు లబ్ధిపొందినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పంట నమోదు ప్రక్రియ జరుగుతున్నది కావున రైతులు తాము సాగు చేస్తున్న పంట వివరాలను గ్రామ వ్యవసాయ సిబ్బంది వద్ద నమోదు చేసుకొని, తరువాత తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని తెలిపారు. సలహా మండలి చైర్మన్ పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా జరుగుతున్న ఈక్రాప్ బుకింగ్, పంట సాగు హక్కు ధృవీకరణ పత్రాలు, ఎరువులు, విత్తనాలు వినియోగించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి జి. మధు మండలంలో పి యం కిసాన్ ఈకేవైసి 834 మంది రైతులు ఉన్నారని, వారు గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద ఈకేవైసి చేయించుకున్న ట్లైతే, వారు పియం కిసాన్ నగదు పొందగలరు. కౌలు రైతులు గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పంట సాగు హక్కు ధృవీకరణ పత్రాలు పొందగలరు. సలహా మండలి చైర్మన్, జెడ్‌పిటిసి మరియు ఏడిఏ రైతులకు కంది మినికిట్స్‌ను రైతులుకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు భువనగిరి వెంకటయ్య, తిరుపతిరెడ్డి మరియు గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులు/ యంపిఓలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు సువర్ణ అవకాశం

విశాలాంధ్ర-కనిగిరి : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఒక సువర్ణవకాశం లభించిందని జెడ్పిటిసి కస్తూరి రెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి మండలం చిన్న అలవలపాడు, ఎన్ గొల్లపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు 99% ప్రజలకు చేరువయ్యాయి అన్నారు. మిగిలిన ఒక శాతంలో ఎవరైనా అర్హులు ఉంటే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వారికి మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరి రెడ్డి ,ఎం రమేష్ రెడ్డి, ఎంపిడిఓ మల్లికార్జున స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు.

బలహీనవర్గాల భవిష్యత్తు టీడీపీతోనే సాధ్యం

- యువ గళం పాదయాత్రను విజయవంతం చేయండి
- టీడీపీ మేనిఫెస్టో బలహీనవర్గాలకు బంగారు భవిష్యత్తు
- టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వడ్డెర సాధికార సమితి నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొని మాట్లాడుతూ బలహీన వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందింది తెలుగుదేశంలోనే అని అన్నారు. వెనకబడిన బిసి వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. %దీజ% లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్లాలనే లక్ష్యంతో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బిసి సాధికారత సమితులను ఏర్పాటు చేసి వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, తన రాజకీయ అనుభవంతో అన్ని వర్గాల పేద, యువత, మహిళ, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రకటించిన మేనిఫెస్టో ఆంధ్ర రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు అని ఆయన కొనియాడారు. వడ్డెర సాధికార సమితి కమిటీ త్వరగా ఏర్పాటు చేసుకొని వడ్డెర సమస్యల పరిష్కారించడం కోసం అందరూ కలసి బాగా కృషి చేయాలని వడ్డెర సాధికార జిల్లా అధ్యక్షుడు వెంకట రత్నంకు సూచించారు. ఈ నెల 17వ తేదీ నుండి ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు అందరూ ఈ పాదయాత్రలో పాల్గొని లోకేష్ బాబు గారి పాదయాత్రను విజయవంతం చేయాలని నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేసారు. జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షుడు వెంకట రత్నం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాపై నమ్మకంతో ఎంతో బాధ్యత కలిగిన అధ్యక్ష పదవిని ఇచ్చిందని, వడ్డెర సామాజిక వర్గ అభివృద్ధి కోసం నా వంతు శాయశక్తులా కృషి చేసి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా త్వరలోనే వడ్డెర సాధికార సమితి కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తామని అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు బత్తుల వెంకటరత్నం, గిద్దలూరు నియోజక కన్వీనర్ వల్లెపు కోటేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ దేవండ్ల మాధవ్, చల్లా శ్రీనివాసులు, చల్లా వెంకటేష్ తదిర వడ్డెర సమితి నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర-తర్లుపాడు : స్థానిక హిందూ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో ఉన్న భవిత పాఠశాలలోని మానసిక వికలాంగ విద్యార్థిని, విద్యా ర్థులకు వనిత క్లబ్‌ఆధ్వర్యంలో అధ్యక్షురాలు కొప్పరపు రత్నమ్మ, కార్యదర్శి కృష్ణ కుమారి వైయస్సార్ కాంతి పదం ఏపిఎం డి పిచ్చయ్యల చేతుల మీదుగా ఆటవస్తులను పంపించేశారు. అధ్యక్షురాలుకే ర త్తమ్మ మాట్లాడుతూ ఈ ఆట వస్తువులతో మానసిక విద్యార్థులలో ఉత్సాహం, సంతోషం, ఆనందం కలుగుతుందని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయ బృందం భాష, వనిత జ్యోతి, హిందూ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లూరయ్య, ఉపాధ్యాయురాలు కృష్ణకుమారి, ఏపి ఎం డి పిచ్చయ్య, సిసిపి సాయిలు, వెలుగు సిబ్బంది శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు ఇస్తాం...రోడ్డు నిర్మించలేము

ప్రత్యేక స్పందన అర్జీలకు కదిలిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సాగర్ వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, అదనపు తరగతి గదులు, మౌలిక వసతులు కల్పించి ఆదర్శ పాఠశాల విద్యార్థుల అవస్థలకు పరిష్కారం చూపాలని ఈనెల 10వ తేదీ కనిగిరిలో జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ ను పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, విద్యార్థుల తల్లిదండ్రులు ఐ వెంకటేశ్వర్లు, జాన్సన్ లు వినతి పత్రాలను అందజేయడం జరిగింది. స్పందనలో ఇచ్చిన అర్జీకు మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు శుక్రవారం ఉదయం ఆదర్శ పాఠశాలను సందర్శించి సమస్యలపై ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావుతో చర్చించడం జరిగింది. వాటర్ పైప్ లైన్ నిర్మాణం కొరకు అంచనా తయారు చేయాలని సచివాలయ సిబ్బందికి కమిషనర్ సూచించారు. అప్పటివరకు త్రాగునీటి, వాడుక నీటి సమస్య తలెత్తకుండా నిత్యం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ఇతర మౌలిక వసతులు కల్పన కోసం ఎస్ఎంసి కమిటీ తీర్మానంతో జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోవాలని తమ పరిధి కాదని పేర్కొన్నారు. తారు రోడ్డు నిర్మాణానికి వెచ్చించేంత బడ్జెట్ తమ మున్సిపల్ కార్యాలయ పరిధిలో లేదని, ఏదైనా స్పెషల్ గ్రాండ్ వస్తేనే రోడ్డు నిర్మాణం సాధ్యమవుతుందని, ప్రస్తుతం మేము రోడ్డు నిర్మాణం చేపట్టలేమని కమిషనర్ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు కమిషనర్ ని కోరారు. తాత్కాలికంగా నీటి సమస్య పరిష్కారానికి సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సర్జరీ చికిత్సలపై అవగాహన పెంపొందించుకోవాలి

- ఉషా ప్లాస్టిక్ సర్జరీ క్లినిక్ వైద్యులు ఎండేటి సునీల్ కిషోర్
- నేడు ప్లాస్టిక్ సర్జరీ డే

విశాలాంధ్ర-ఒంగోలు : ప్లాస్టిక్ సర్జరీ వైద్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని ఉష ప్లాస్టిక్ సర్జరీ క్లినిక్ వైద్యులు డాక్టర్ ఎండేటి సునీల్ కిషోర్ పేర్కొన్నారు. ఈనెల 15న నిర్వహించనున్న వరల్డ్ ప్లాస్టిక్ సర్జరీ డే నీ పురస్కరించుకొని స్థానిక అంజయ్య రోడ్డులోని ఉషా ప్లాస్టిక్ సర్జరీ క్లినిక్ ఆవరణములో మీడియా సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. డాక్టర్ సునీల్ కిషోర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీ అనేది భారతదేశంలో పుట్టింది అన్నారు. దీనికి పురాతనమైన చరిత్ర ఉందన్నారు. భారతదేశంలోని ప్రపంచం ప్లాస్టిక్ సర్జరీ వైద్యం నేర్చుకుందన్నారు. అయితే నేటికీ ప్రజలలో ప్లాస్టిక్ సర్జరీ వైద్యం పట్ల సరైన అవగాహన లేదన్నారు. దీనివల్లే చాలా మంది అంగవైకల్యంతో కళావిహీనంతో జీవనం సాగిస్తున్నారన్నారు. అలాగే ప్లాస్టిక్ సర్జరీ చాలా మందికి అపోహలు ఉన్నాయన్నారు. ప్లాస్టిక్ సర్జరీ అనేది శరీర పునర్నిర్మాణ శాస్త్ర చికిత్స అన్నారు. తీవ్రమైన గాయాలు, చేతి మణికట్టు యొక్క దీర్ఘకాలిక వ్యాధులు, ఎగువ అంత్య భాగాల యొక్క పుట్టుకతో వచ్చే వైకల్యాలను సరిదిద్దటం వంటివి చేతికి శస్త్ర చికిత్స ద్వారా సర్జరీ చేయడం జరుగుతుందన్నారు. సాధారణంగా కణజాలం యొక్క భాగాన్ని పునర్నిర్మాణ ప్రదేశానికి బదిలీ చేయడం, రక్తనాళాలను తిరిగి కనెక్ట్ చేయడం ద్వారా తప్పిపోయిన కణజాలాల నిర్మాణానికి సంబంధించి మైక్రో సర్జరీ ద్వారా శస్త్ర చికిత్స చేయడం జరుగు తుందన్నారు. రొమ్ము పునర్నిర్మాణం తల, మెడ నిర్మాణం, చేతి శస్త్ర చికిత్స ఫ్లెక్సస్ సర్జరీ వంటివి వీటిలో ముఖ్యమైన ప్రాంతాలు అన్నారు. అలాగే కాస్మోటిక్ ప్లాస్టిక్ సర్జరీ అవాంఛనీయమైన రోమాలు తొలగించడానికి, మగవారిలో ఉదర భాగం తగ్గించడానికి, ఆడవారి బ్రెస్ట్ సైజులను తగ్గించడానికి అలాగే పెంచ దానికి, ముక్కు అందాన్ని పెంచు కోవడానికి, కాలిన శరీర భాగాలను యథాస్థితికి తెచ్చుకోవడానికి, కలర్ ఇంప్రూవ్మెంట్ వంటివి నిర్వ హించడం జరుగుతుందన్నారు. అలాగే షుగర్ వ్యాధిగ్రస్తులలో వచ్చే కాలి భాగంలో వచ్చే పలు వ్యాధులను నివారించేందుకు ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నయం చేయవచ్చు అని పేర్కొన్నారు. విద్యుత్ షాక్ తో చేసి నరాలు, కండలు పూర్తిగా కోల్పోయిన పేషెంట్‌ను చూపించి అతనికి జరిగిన శాస్త్ర చికిత్స గురించి వివరించారు. అవగాహన పెంచుకొని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. వరల్డ్ ప్లాస్టిక్ సర్జరీ డేని పురస్కరించు కొని వారం రోజులు పాటు ఉష ప్లాస్టిక్ సర్జరీ క్లినిక్ లో ఉచిత ఓపితోపాటు పలు శాస్త్ర చికిత్సలు రాయితీపై నిర్వహి స్తున్నట్లు డాక్టర్ సునీల్ కిషోర్ పేర్కొన్నారు.

'జగనన్న సురక్ష' ద్వారా సర్టిఫికెట్ పంపిణీ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని ఐటి వరంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా రాష్ట్రంలో పారదర్శకంగా పాలన జరుగుతోందనిఇ, సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్న ప్రభుత్వం ఇంకా మిగిలిన సేవలు అందించేందుకు జగనన్న సురక్షను చేపట్టిందని మంత్రి అన్నారు. మరోవైపు జగనన్నకు చెబుదాం ద్వారా ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ఐటి వరం ఒక్క గ్రామంలోనే శుక్రవారం 700 సర్టిఫికెట్లు ప్రజలకు అందజేస్తున్నామన్నారు. వాలంటీర్లపై టిడిపి జనసేన చేస్తున్న ఆరోపణలు దుర్మార్గం. సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే వాలంటీర్ల సేవలు ద్వారానేనని, వాలంటీర్లను సచివాలయ వ్యవస్థను తొలగించటం టిడిపి జనసేన తరం కాదన్నారు.

కౌలు రైతు సాగుదారు హక్కు పత్రాలు పొందాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : భూమి లేని రైతులు పొలం కౌలుకు తీసుకున్న వారు భూమి యజమాను నుండి కౌ లు దారుహక్కు పత్రం పొందాలని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ మండల సమావేశం వ్యవసాయ మండలి చైర్పర్సన్ మారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలైన పంట నమోదు, విత్తనాల పంపిణీ, పంటల భీమా, పంటలకు మద్దతు ధర వంటి పథకాల ద్వారా లబ్ధి పొందుతారు అన్నారు. ఉద్యానవన శాఖ అధికారి రవి వెంకన్న బాబు మాట్లాడుతూ పంటల విస్తీర్ణం కింద మామిడి, జామా, బత్తాయి నిమ్మ, పంటల సాగుకు రాయితీ ఇస్తుందన్నారు. సంకరజాతి కూరగాయల పెంపకం సాగుకు ఒక హెక్టారుకు 20 వేల రూపాయలు సబ్సిడీ ఉందన్నారు.

జగనన్న సురక్ష పథకానికి అనూహ్య స్పందన

మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వినూత్నంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకానికి అన్ని వర్గాల ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 14వ సచివాలయం పరిధిలోని పాండురంగ ఆలయం వద్ద జగనన్న సురక్ష పథకం కార్యక్రమం సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఇస్మాయిల్ మాట్లాడుతూ సురక్ష పథకం ద్వారా ఎన్నో మాసాలుగా పెండింగ్లో ఉన్న పలు ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, దీంతో అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన 526కు పైగా సేవలను అందించడం గొప్ప విషయం అని అన్నారు.

ఇస్రో-చంద్రయాన్- 3 ప్రయోగంలో భాగస్వామ్యం సంతోషదాయకం

-చింతలచెరువు సత్యనారాయణరెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ఇస్రో శుక్రవారం ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగానికి స్పేస్ పరికరాలు అందించి భాగ స్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్‌రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. చంద్రయాన్-3 ప్రయోగానికి తన కంపెనీ అయిన శ్రీ వెంకటేశ్వర ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రధాన కంట్రీబ్యూటర్ కావడం గర్వకారణంగా ఉందన్నారు. చంద్రయాన్-3 కార్యక్రమంలో తన సంస్థ శ్రీ వెంకటేశ్వర ఏరోస్పేస్ సిబిఎస్ (కోర్ బేస్ ష్రౌడ్), ఎస్200 నాజిల్స్, ఎల్110 సెపరేషన్ సిస్టమ్, ఎస్200 సెపరేషన్ సిస్టమ్, కోర్ సెపరేషన్ సిస్టమ్‌ను అందించిందని అన్నారు. తమ సంస్థ ఈ కార్యక్రమానికి ప్రధాన సహకారులలో ఒకటిగా మారినందుకు ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా కనిగిరికి చెందిన పారిశ్రామికవేత్త రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి చంద్రయాన్ 3 ప్రయోగంలో భాగస్వామ్యం కావడం కనిగిరి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అతి పురాతన పెంకుటింట్లో పాఠశాల

- దట్టమైన చిల్లచెట్ల మధ్య పాఠశాల
- కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు
- ప్రహరీ గోడ కూలి విద్యార్థికి గాయాలు
- పాఠశాల నిర్వహణపై గ్రామస్తులు ఆరోపణ

చికిత్స పొందుతున్న విద్యార్థి

పాఠశాల వద్ద ప్రహరీ గోడ కూలిపోయిన పరిస్థితి

చిల్లచెట్ల మధ్య పాఠశాల నిర్వహణ

విశాలాంధ్ర -మద్దిపాడు: రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు అనేక నిధులను కేటాయించిన కూడా పాఠశాల నిర్వహణ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అన్న సామెత గానే ఎయిడెడ్ పాఠశాలల పరిస్థితి ఉంది. మద్దిపాడు మండల పరిధిలోని బసవన్నపాలెం ఎయిడెడ్ పాఠశాల కొన్ని ఏళ్ల తరబడి అతి పురాతనమైన పెంకుటిల్లు నందు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాల నందు సుమారుగా 35 మంది పైగా ఒకటి నుంచి ఐదు తరగతి వరకు చదువుచున్నారు. అయితే శుక్రవారం ఈ పాఠశాలలో 34 మంది విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ఆరుబయట ఆడుకుంటున్నారు. కొంతమంది విద్యార్థులు పాఠశాల ఆవరణంలోని ప్రహరీ గోడ పక్కన ఉన్న జామ చెట్టు ఎక్కి జామకాయలు కోసే క్రమంలో శిథిలావస్థలో ఉన్నటువంటి ప్రహరీ గోడ మీద కొంతమంది విద్యార్థులు ఎక్కబోయే క్రమంలో ప్రహరీ గోడ కూలిపోయింది. జామ చెట్టుపై ఉన్నటువంటి మూడవ తరగతి చదువుతున్న రెబ్బావరపు అజయ్ ప్రహరీ గోడ కూలిపోవడంతో భయపడి ఆందోళనతో జామ చెట్టుపై నుంచి ఒక్కసారిగా దూకడంతో గడ్డం వద్ద తీవ్ర గాయాలు కాగా లోపల ఎముక చిట్లినట్లు సమాచారం. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సుదీర్ కుమార్ విద్యార్థిని గమనించి మరొకరు సహాయంతో మోటర్ బైక్ పై స్థానిక గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రం తీసుకు వెళ్ళటం జరిగింది. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి ఒంగోలు రిమ్స్కు 108 వాహనం ద్వారా తరలించారు. బసవన్నపాలెం గ్రామంలో నిర్వహి స్తున్న ఎయిడెడ్ పాఠశాలను 'విశాలాంధ్ర' ప్రతినిధి సందర్శించి పరిశీలనలో భాగంగా ఎయిడెడ్ పాఠశాల పరిసరాలు అశుభ్రతంగా, చిల్ల చెట్లతో కొమ్ముకొని ఉండటం, చుట్టుపక్కల మరుగు ఉన్నట్లు పరిశీలించారు. ఈ విషయాలపై విశాలాంధ్ర ప్రతినిధి పాఠశాల నిర్వహణకు ఫోన్ ద్వారా వివరాలు అడుగుదామంటే నిర్వాహకులు మరియు విద్యాశాఖ అధికారులు ఫోన్ తీయని పరిస్థితి.

గ్రామస్తుల ఆరోపణ : 60 సంవత్సరాలకు పైగా తమ గ్రామం నందు ఎయిడెడ్ పాఠశాలను నిర్వహిస్తున్నారని, తమ పాఠశాల నిర్వహణలో ఉన్న పెంకిటిల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరినా కూడా అక్కడే పాఠశాల నిర్వహిస్తున్నారని అనేక సందర్భాలలో పాములు కూడా సంచరించాయని ఈ విషయంపై జిల్లా, మండల ఉన్నత స్థాయి విద్యాశాఖ అధికారులకు తెలియపరిచిన కూడా పట్టీ పట్టనట్టుగా కన్నెత్తి కూడా చూడలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా మండల విద్యాశాఖ ఉన్నత అధికారులు పట్టించుకోని బిడ్డల చదువును మరియు ప్రాణాలను కాపాడి నటువంటి వారు అవుతారని గ్రామస్తులు అంటున్నారు.

CHANGE OF NAME

I, **PEDDIREDDY VIJAYA SUDHAKARA REDDY**, S/o.Venkata Krishna Reddy, Door No.7-338/5, Mangamuru Road, Opp: Indian Gas, Ongole-523002, Prakasam Dist. Hence forth my name was wrongly mentioned in my Secondary School Certificate as **SUDHAKARA REDDY P** but my correct name is **PEDDIREDDY VIJAYA SUDHAKARA REDDY.**

జగనన్న సురక్షాతో అర్హులందరికీ సర్టిఫికెట్లు

- ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ

విశాలాంధ్ర-దొనకొండ: జగనన్న సురక్షా కార్యక్రమంతో అర్హులందరికీ ప్రభుత్వం 11 రకాల సర్టిఫికెట్లను అందజేసిందని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ పేర్కొన్నారు. మండలంలోని చందవరం, ఆరవల్లిపాడు గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో ఆమె శుక్రవారం పాల్గొన్నారు. చందవరంలో 875, ఆరవల్లిపాడులో 947 అర్జీలను అధికారులు పరిష్కరించి పలు రకాల సర్టిఫికెట్లను సిద్ధం చేశారు. వాటిని తహసీల్దార్ యం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్‌తో కలిసి ఎంపీపీ అర్జీదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వజ్రగిరి రాణి, బాపనపల్లి మంగమ్మ, డీటీ శ్రీనివాసరావు, ఈఓఆర్డీ ఎస్.డేవిడ్ తదితరులున్నారు.

జగనన్న సురక్ష ప్రతిష్టాత్మకం

- ఎంపీపీ గంగసాని

విశాలాంధ్ర-పామూరు : ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి రుసుములు లేకుండా అందించేందుకు జగనన్న సురక్ష పథకమును ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్ రెడ్డి వైసీపీ మండల అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ లు అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒకటవ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి చేతల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ, తహసిల్దార్ ఆవుల సురేష్, ఈఓఆర్డి వి బ్రహ్మానంద రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, వార్డు మెంబర్లు ఇర్రి కృష్ణారెడ్డి, షేక్ జిలాని, షేక్ నాయబ్ రసూల్, ఓగూరి ఏడుకొండలు, జొన్నలగడ్డ గోవిందయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, శ్రీరామ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి తరలివెళ్లిన తెలుగు మహిళలు

విశాలాంధ్ర-పామూరు : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొనే మహిళాశక్తి కార్యక్రమంలో పాల్గొనే ందుకు మండల తెలుగు మహిళా నాయకులు తరలి వెళ్లారు.

ఉపాధి హామీ పథకంలో ఉద్యానవన పంటలు

విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద రైతులు వేసుకున్న బత్తాయి తోటను శుక్రవారం డ్వామా పీడీ కే శీనారెడ్డి పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఎవరైనా ఆసక్తి ఉన్న రైతులు మొక్కలు వేసుకోవాలంటే ఉపాధి హామీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఇప్పటివరకు పెద్దారవీడు మండలంలో 110 ఏకరాలు మంజూరు చేశారు.. రైతులకు త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని అధికారులకు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఏపీఓ సాంబశివయ్య, ఇంజనీరింగ్ కన్సల్ట్ మంత్రు నాయక్, క్షేత్ర సహాయ అధికారులు నాగార్జున రెడ్డి హరికృష్ణ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఎడమకల్లు గ్రామంలో శుక్రవారం ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో.ఎడమకల్లు సర్పంచ్ నగరత్నమ్మ, ముక్తాపురం సర్పంచ్ వెంకట రమణారెడ్డి, ఎంపీటీసీలు రామలక్ష్మి, కామూరి శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎంపీపీ, ఎంపీటీసీలు ఉచితంగా ధృవీకరణ పత్రాలు అందజేశారు. జులై నెలలో అర్హులైన ప్రజలు ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకుంటే వారికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలను ఉద్దేశంతో సీఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ అమూల్యగారు అన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాకొద్దీ అవినీతి ఎంపీడీవో

నిరసన తెలిపిన అధికారపక్ష ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఎంపీడీవో శ్రీనివాసరావు అవినీతి ఆగడాలపై ఏకంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులే శుక్రవారం నిరసన చేపట్టారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వయానా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, ఇతర మండల స్థాయి, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు అందరూ నేలపై కూర్చుని ఎంపీడీవో అవినీతి ఆగడాలపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి తదితరులు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పనులు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన వాటిలో ఎంపీడీవో శ్రీనివాసరావు సరాసరిగా పర్సంటేజ్లు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడడమే కాక ఎవరైనా పర్సెంటేజ్ ఇవ్వనట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఇలాంటి ఎంపీడీవోను కొనసాగించినట్లయితే మండలమంతా అవినీతి మయమవు తుందని వారు విమర్శించారు. ఇలాంటి ఎంపీడీవోను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. మండల కోఆప్షన్ సభ్యులు కరీముల్లా, సొసైటీ అధ్యక్షులు శనివారపు శ్రీనివాసరెడ్డి, మంచాల వలసా రెడ్డి, సర్పంచులు మేకల చార్లెస్ సర్జన్, ఎస్కే కాలేశావలి, పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి,ఎంపీటీసీలు గూడా సరస్వతి ప్రభాకర్ రెడ్డి, బాలకోటయ్య, వైసిపి నాయకులు తూము సుబ్బారెడ్డి, అంజిరెడ్డి, యల్లమందారెడ్డి, జయరామిరెడ్డి, యల్ల మందారావు, రమణారెడ్డి, గోపిరెడ్డి వేకటేశ్వర్రెడ్డి పాల్గొన్నారు.

ఈ-క్రాప్ చేయిస్తేనే ప్రభుత్వ రాయితీలు

ఉద్యానవన శాఖాధికారి ఆదిరెడ్డి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రతి రైతు తప్పనిసరిగా ఈ.క్రాప్ నమోదు చేయిస్తేనే వ్యవసాయ సంబంధమైన రాయితీలు అందుతాయని ఎర్రగొండపాలెం ఉద్యానవన శాఖాధికారి ఆదిరెడ్డి అన్నారు. మండలకేంద్రమైన పుల్లల చేరువులోని రైతు భరోసా కేంద్రం 1లో మండలస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం శుక్రవారం జరిగింది. హెచ్.ఓ ఆదిరెడ్డి మాట్లాడుతూ,ప్రతి రైతు దగ్గరుండి ఈ క్రాప్ నమోదు చేయించు కోవాలని, ఏ పంట వేస్తే ఆ పంటనే నమోదు చేయించాలన్నారు. కొంతమంది రైతులు తాము ఒక పంటవేసి మరో పంటను నమోదు చేయించారన్నారు. దీని వల్ల రైతులు ఇబ్బంది కలిగిందన్నారు. జియోట్యాగ్ చేస్తున్నారని, అందువల్ల ఆ సర్వేనెంబర్‌లోనే ఈ.క్రాప్ చేయించాలన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఏ పంటకు పరిహార మిస్తారో తెలియదన్నారు. రైతులు బ్యాంక్‌ల్లో రుణాలు తీసుకోవాలంటే 1బి ఒక్కటే సరిపోతుందని,ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. చిరుధాన్యాలైన సజ్జలు,జొన్నలు,కొర్రలు కావాలంటే ఎంపీఈవో, విఎఏ లకు తెలియజేస్తే తాము ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. దర్శిలోని ప్రభుత్వ ఫామ్‌లో నిమ్మ, మామిడి, కొబ్బరిమొక్కలు అందుబాటులో ఉన్నాయని, నిమ్మమొక్క 30 రూపాయలని అన్నారు. కొబ్బరి మొక్క 60 రూపాయలని సగం సబ్సిడీ ఇస్తారని, తోటలో గాని, గట్లవెంటగాని కొబ్బరిమొక్కలను నాటుకోవాలన్నారు. కొబ్బరి మొక్కలు కావాల్సినవారు విఎఎలను కలసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొబ్బరిలో హైబ్రిడ్, పొట్టి, పొడుగు రకాలున్నాయన్నారు. హైబ్రిడ్ దిగుబడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నిర్మలాదేవి సలహా మండలి సభ్యులు కే.జానకీ రఘు,కె.కోటిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి మరియు నందనవనం పంచాయతీ ఎంపీటీసీ నారాయణస్వామి, సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని నందనవనం సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాజీ ఎంపీపీ బలరామిరెడ్డి, ఎంపీటీసీ నారాయణస్వామి మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలానే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ ఉండాలని అర్హత ఉండి ఏ ఒక్కరు ప్రభుత్వ పథకాలను కోల్పోకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమని అన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రజలకు అందిస్తూ సురక్ష కార్యక్రమం ద్వారా వివిధ రకాల సేవలను ప్రజలకు ఉచితంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందించటం జరుగుతుందన్నారు. అలానే జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఎంపీటీసీ,మాజీ ఎంపీపీ చేతులు మీదుగా అర్హత పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జీవీ కృష్ణారావు, మండల అధికారులు,సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ తదితరులు వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నర్సరీ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- ఉద్యాన శాఖ అధికారి ఎం అంజలి బాయి

విశాలాంధ్ర-కనిగిరి : నర్సరీ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కనిగిరి ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి అన్నారు. శుక్రవారం కనిగిరి మండలంలోని తక్కెళ్ళపాడు, మాచవరం, చీనీర్లపాడు గ్రామాల్లో ఉన్న ఎనిమిది నర్సరీలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉద్యాన శాఖ అధికారి అంజలి బాయి నర్సరీ యజమానులతో మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి తీసుకొని నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలని విత్తనాల రసీదులు, నారు మొక్కల స్టాకు, కొనుగోలు అమ్మకం వంటి బిల్లులు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. నర్సరీలు రిజిస్ట్రేషన్ చేయించు కోపోతే సత్వరమే వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేకుంటే వాటిని రద్దు చేస్తామన్నారు. నర్సరీ చుట్టూ పిచ్చి మొక్కల్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : పేద బడుగు బలహీన వర్గాలకు అందించే సంక్షేమ పథకాలు అన్నిటిని పారదర్శకంగా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని కనిగిరి శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ పాకాల, కొత్తపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి సంక్షేమ పథకమును లబ్ధిదారుల అకౌంట్లకు బటన్ నొక్కడం తో అవినీతికి తావు లేకుండా పోయిందన్నారు. ఇంటింటా తిరుగుతూ అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, రవికిరణ్ శర్మ, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతివారికి సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-కొమరోలు : ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్య మంత్రి జగనన్న యొక్క లక్ష్యం అని జడ్పీటిసి సారె వెంకట నాయుడు అన్నారు. మండలంలోని రాజుపాలెం సచివాలయాల్లో పరిధిలో జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమంలో జడ్పీటిసి సారె వెంకట నాయుడు పాల్గొని లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సారె వెంకట నాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లు, ద్వారా ప్రతి ఇంటికి 99 శాతం లబ్ధి చేకూరిందన్నారు. మిగిలిన ఒక్క శాతం లబ్ధిదారులకు పథకాలు వర్తింప జేసేందుకు ముఖ్య మంత్రి జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరిగింది. ఇంకా అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొంద కుండా మిగిలిపోకూడదనే ఉద్దేశ్యంతో కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలకు, వివక్షకు తావులేకుండా.. నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ అన్నారు. సర్టిఫికేట్స్ పరంగా, పథకాలు పరంగా సమస్య ఉంటే దాన్ని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. జగనన్న సురక్షా కార్యక్రమం క్యాంపుల్లో దాదాపు 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. కులం, ఆదాయం, జనన ధృవీకరణ, వివాహం, ఫ్యామిలీ మెంబర్, డెత్, బియ్యం కార్డులు, కుటుంబాల విభజన, సీసీఆర్సీ, మ్యుటేషన్లు, ఫోన్ నంబర్లకు ఆధార్ లింకేజి సర్టిఫికెట్లు ఇవన్నీ అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని జగనన్నకు, వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని జడ్పీటిసి సారె. నాయుడు కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అటెల్ పిరా,వైస్ ఎంపీపీ షేక్. మౌలాలి,(నన్ను), ఎంపిడివో నరసయ్య, ఈఓఆర్డీ రాధ కృష్ణ, పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల చేయూతే లక్ష్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : లబ్ధిదారుల చేయూతకే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యంగా పనిచేస్తుందని ఈఓఆర్డి కేజీఎస్ రాజు అన్నారు. మండలంలోని నాగంబొట్లవారిపాలెం గ్రామంలో సచివాలయం వద్ద శుక్రవారం గ్రామ సర్పంచ్ సిహెచ్ సుబ్బారావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం పై గ్రామసభ నిర్వహించారు. ఈఓఆర్డి కేజీఎస్ రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి వారికి అవసరమైన సర్టిఫికెట్ల కొరకు అన్ని అంశాలను స్వయంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్మానుయేలు, గ్రామ ఎంపీటీసీ గ్రామ విఆర్ఓ చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి సరేంద్ర, సొసైటీ అధ్యక్షులు శనివారపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక రైతు భరోసా కేంద్ర ఆవరణలో మండల స్థాయి వ్యవసాయ సలహా కమిటీ సమావేశం మండల వ్యవసాయ అధికారి తిరువీధుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు సాగుదల ధృవీకరణ పత్రాలను మంజూరు చేస్తుందని వాటిని తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె కోరారు.

ఎరుపు రాగి మచ్చలు ఉన్న వారిని గుర్తించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : చర్మంపై ఎరుపు రంగు లేదా రాగి రంగు మచ్చలు ఉన్న వారిని గుర్తించాలని దశ నియోజకవర్గ డిపిఎమ్ఓ ఎన్‌వి సుబ్బారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరు లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎవరికైనా ఎరుపు రంగు లేదా రాగి రంగు మచ్చలు ఉండడం, వెంట్రుకలు ఊడిపోవడం, చమట పట్టని మొద్దు బారిపోయిన మచ్చలు ఉండడం, చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉండడం, చెవులపై, వీపులపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, ముక్కుదిబ్బడ, ముక్కులోని రక్తం కారడం, కాళ్లు చేతులు తిమ్మిర్లు జోములు కలిగి ఉండటం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం, తెలియకుండానే చేతులు కాళ్లలో బొబ్బలు రావడం వంటివి ఉంటే కుష్టు వ్యాధి వచ్చే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా మారళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నలుగురు అంటూవ్యాధులు (మల్టీ బ్యాచిలరీ) కలిగిన ఉన్నవారు ఉన్నారని, ఒకరు అంటువ్యాధి (ప్యాసు బ్యాచిలరీ) కానిది కొత్తగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వి జ్యోతి, ఎం జాస్మిన్, హెల్త్ సూపర్వైజర్ పి సుబ్బారావు, హెచ్. వి. కన్యాకుమారి, హెచ్‌ఎం మాధవి లత, ఎస్ కే హజరత్ అలీ, కే చక్రపాణి, జి భావన్నారాయణ, కే కోటేశ్వరరావు, పి ప్రభాకర్, ఆర్ శ్రీనివాసరావు, వై ఏడుకొండలు రెడ్డి, కే నరసింహారావు, ఎల్ భారతి, విజయనిర్మల, శ్రీదేవి, సుభాషిని, ఏఎన్ఎం హిమబిందు, టీ ప్రభావతి, వి జమీల, పాల్గొన్నారు.

మిరప రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని బోడిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఎఫర్ట్ సంస్థ వారి ఆధ్వర్యంలో మిరప రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సర్వేశ్వర్‌రెడ్డి మరియు రిసోర్స్‌పర్సన్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ మిరప నారు దశ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అలాగే బయోకల్చర్స్ యొక్క ఉపయోగాలను వివరించారు. శ్రీనివాసరెడ్డి వాటి తయారి వాటి యొక్క వాడుకునే విధి విధానాలను రైతులకు చెప్పారు. ఎఫర్ట్ జిల్లా కో ఆర్డినేటర్ జిగిషా మరియు శివ అలాగే మిరపరైతులు పాల్గొన్నారు. వారికి కొన్ని కషాయాల ఉపయోగం అక్కడ కొంత మంది పొలాల్లో డెమో వేయడం జరిగింది.

జగనన్న సురక్షతో ఇంటి వద్దకే సర్టిఫికెట్లు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలోని ప్రజల సమస్యలను ఇంటి వద్దనే పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిందే జగనన్న సురక్ష అని జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు అన్నారు. మండలంలోని ముండ్లమూరు, పూరిమెట్ల గ్రామాలలో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. తహసిల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు వాలంటీర్ల ద్వారా ఇంటి వద్ద ఉచితంగా అందిస్తున్నామన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేస్తున్నామన్నారు. ఎంపీడీవో కే కుసుమ కుమారి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వాలంటీర్లు ఆయా కుటుంబాల వద్దకు వెళ్లి వారి సమస్యలు గుర్తించి వీలైనంత త్వరగా కృషి చేస్తున్నారన్నారు. ముండ్లమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలు పాల్గొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల సచివాలయ కన్వీనర్ మేడికొండ జయంతి, మండల వైసీపీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్, ఇన్చార్జి ఈవోపిఆర్డి ఇడమకంటి రాజశేఖర్ రెడ్డి, మందలపు అశోక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కమల కుమారి, వీఆర్వో కే దయానందం పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులైన టి శివ పార్వతి, వై.వి.కృష్ణారెడ్డిలు కడప జిల్లా ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ క్యాంపస్ కు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిబుల్ ఐటీ కి ఎంపీక కావడం పాఠశాలకు మంచి పేరు తేవడం గర్వకారణం అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.

'ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం' విద్యార్థులకు ట్రిబుల్ ఐటీలో సీట్లు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలోని ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన ఇద్దరు విద్యార్థినులు ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి తెలిపారు. షేక్ ఆసిన్ (581/600)కు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటి కళాశాలలో సీటు సాధించగా, కే.గీతిక (569/600) ఒంగోలు ట్రిబుల్ ఐటి కళాశాలలో సీటు సాధించినట్లు తెలిపారు. ఇరువురు విద్యార్థి నులను కరస్పాండెంట్ బందుగుల నారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, రేవతిలు అభినందించారు.

రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలో ప్రతీ గ్రామంలో ఈ పంట నమోదు కార్యక్రమం నిర్వహిస్తారని స్థానిక మండల వ్యవసాయాధికారి రాజశ్రీ తెలిపారు. పంట వేసిన ప్రతీ రైతు వారి పొలంలో ఉండి ఫోటో తీయించుకొని పంట నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు. పంట నమోదుకు కావాల్సిన, సవరణలు ఉన్నా, పంట నమోదుకు సంబంధించిన వివరాలను20 రోజులకీ ఒకసారి జాబితాను రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శిస్తారన్నారు. పంట వేసిన ప్రతీ రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. తెలియజేయడమైనది. మంగళవారం రాజుపాలెం, సూరవారిపల్లి, రెడ్డిచెర్ల, అల్లినగరం గ్రామాల్లో పంట నమోదు ప్రక్రియను గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ పరిశీలించారు. మండల వ్యసాయాధికారి రాజశ్రీ,, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్నతోనే జనానికి లబ్ధి



విశాలాంధ్ర-వెలిగండ్ల : జగన్ తోనే జనానికి లబ్ధి జరుగుతుందని జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు, హనుమంతుని పాడు జెడ్‌పిటిసి దద్దాల నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని హుస్సేన్‌పురం, మొగులూరులో జగనన్న సురక్ష పథకాన్ని సర్పంచ్ దగ్గాల మంజు భార్గవి, చిలకల కోటేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ క్రమంలో హుస్సేన్ పురం ఎంపీటీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారని ప్రజలే దేవుళ్ళుగా భావించి అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాల కోసం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, ఎమ్మార్వో చిలకల నాగార్జున్‌రెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, చిలకల నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దద్దాల రాములు, బీసీ సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజల పాల్గొన్నారు.